## మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావు వీఆర్ఎస్

హైదరాబాద్,మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావు వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8న ఇచ్చిన ఉత్తర్వులు సోమవారం వెలుగులోకి వచ్చాయి. శ్రీనివాస్ రావు వీఆర్ఎస్ ఆమోదానికి సంబంధించిన ఉత్తర్వులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మాజీ డీపీహెచ్ గడల శ్రీనివాసరావును ప్రభుత్వం జులై 27న బదిలీ చేసిన సంగతి తెలిసిందే. పబ్లిక్ హెల్త్ విభాగంలో జాయింట్ డైరెక్టర్ క్యాడర్‌లో ఉన్న ఆయనను మహబూబాబాద్ అడిషినల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ (ఏడీపీహెచ్‌వో)గా నియమించింది. మరో ముగ్గురు ఏడీపీహెచ్‌వోలను కూడా బదిలీ చేస్తూ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 27న మహబూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా గడల శ్రీనివాస్ రావును ప్రభుత్వం నియమించింది. కానీ ఆయన లాంగ్ లీవ్‌లో ఉండడంతో జాయిన్ అవ్వలేదు. ఇన్‌ఛార్జి డీహెచ్ పోస్టు నుంచి తప్పుకున్నాక ఆయన లాంగ్ లీవ్‌లోనే ఉన్నారు.

# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :153 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 14-08-2024 | పేజీలు:4 వెల: 2.00

## ఏసీబీ నుంచి తప్పించుకోలేరు..



హైదరాబాద్,అవినీతికి పాల్పడితే అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) నుంచి తప్పించుకోలేరని తెలంగాణ ఏసీబీ డీజీ సీఐ ఆనంద్ (సీవీ ఆనంద్) సూచించారు. నిన్న రాత్రి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చెందిన జైంట్ కలెక్టర్ ఎం.వి.భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి రూ.8 లక్షలు లంచం తీసుకుంటూ అ.ని.శా అధికారులకు చిక్కిన షేర్ చేస్తూ ఎక్స్ ఖాతాలో సీవీ ఆనంద్ ట్వీట్ చేశారు.14 గుంటల భూమిని ధరణి పోర్‌లో నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. తదుపరి ఆ జైంట్ కలెక్టర్‌కు అందచేశారు. ఫిర్యాదుదారుని నగర శివారు నుండి డబ్బు తీసుకోవటం

జేసీ భూపాల్‌రెడ్డి చెబితేనే..

ధరణి వెబ్‌సైట్‌లోని నిషేధిత జాబితా నుంచి తన భూమిని తొలగించాలని జక్కిడి ముత్యంరెడ్డి అనే రైతు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్‌రెడ్డిని పేర్కొన్నారు. అయితే ఈ పనిచేసేందుకు ఆయన రూ.8 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో రైతు ముత్యంరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పథకం ప్రకారం.. ఆ సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి తీసుకుంటుండగా పట్టుకున్నారు.సీనియర్ అసిస్టెంట్‌ను అధికారులు విచారించగా జేసీ భూపాల్‌రెడ్డి చెబితేనే డబ్బులు తీసుకున్నారని అధికారులు చెప్పారు. వెంటనే జేసీకి అతనితో ఫోన్ చేయించారు. పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ వద్దకు ఆ డబ్బును తీసుకురావాలని చెప్పాడు. దీంతో మదన్‌మోహన్‌తోపాటు అక్కడికి వెళ్లిన ఏసీబీ అధికారులు.. అతని నుంచి డబ్బులు తీసుకుని తన కారులో పెట్టుకుంటోన్న జేసీ భూపాల్ రెడ్డిని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసిన అనంతరం.. ఇరువురి నివాసాల్లో సోదాలు జరిగాయి. ఈ అంచనా నాగోల్‌లోని భూపాల్ రెడ్డి ఇంట్లో రూ.16 లక్షల నగదు, కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ఎమ్మెల్యే దానం ఫైర్

హైదరాబాద్: ఆయనకు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్లుంది.. అందుకే నాపై కేసు పెట్టాడంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ (ఎమ్మెల్యే దానం నాగేందర్) ఫైర్ అయ్యారు. ఆయనపై సీఎం రేవంత్ రెడ్డి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. హైదరాబాద్‌లోని నందగిరిహిల్స్ ఘటనలో హైడ్రా ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఏవీ రంగనాథ్ నాపై కావాలనే కేసు పెట్టారు. కొత్తగా వచ్చిన పదవి ఆయనకు ఇష్టం లేనట్లుంది. అందుకే నాపై కేసు పెట్టాడు. సీఎంకు ఫిర్యాదు చేస్తా.అధికారులు వస్తుంటారు.. పోతుంటారు. కానీ నేను లోకల్. ప్రజాప్రతినిధిగా అక్కడికి వెళ్లే హక్కు నాకుంది. నన్ను అడ్డుకునే ఏ అధికారికి లేదు. నందగిరి హిల్స్ హుడా లేఔట్‌లో ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నందున అక్కడికి వెళ్లా. ప్రజా సమస్యలు తీర్చడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. నాపై కేసు నమోదు రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లా. కేసులు నాకు కొత్తేమి కాదు. గతంలో ప్రభుత్వాన్ని ఎదిరించినందుకే నాపై కేసులు పెట్టారు. నందగిరి హిల్స్ ఘటన నోటీసులపై అధికారులకు ప్రివిలేజ్ పంపిస్తా. వారిపై నియంత్రణ చర్యలు తీసుకుంటా.' అంటూ అధికారులపై నోరు పారేసుకున్నారు.

అసలేం జరిగిందంటే..



ఈ నెల 10న ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నందగిరిహిల్స్ గురుబ్రహ్మనగర్‌కు చేరుకుని ఆక్రమణదారులను రెచ్చగొట్టారని, ఎమ్మెల్యే సమక్షంలోనే ఆక్రమణదారులు పార్కు గోడను కూల్చిట్టు జీహెచ్ఆర్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పాపయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు.. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ పోలీసులను విచారిస్తున్నారు. దీంతో పోలీసులు దానంతోపాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు.

## ఢిల్లీలో హైఅలర్ట్ .. ఎర్రకోట వద్ద పటిష్ఠ భద్రత

న్యూఢిల్లీ,78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీ హైఅలర్ట్ ప్రకటించారు. దేశ రాజధానిలోని కీలక ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఎర్రకోట, రాష్ట్రపతి భవన్, ప్రధాని నివాసం, పార్లమెంట్, ఇండియా గేట్, ఐజిఐ విమానాశ్రయం, రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్లు, మాల్స్, మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రతను పటిష్ఠం చేశారు. ఆగస్టు 15వ తేదీన 11వ సారి ఎర్రకోట పై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. వికసిత భారత్ థీమ్ తో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎర్రకోటలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎర్రకోట పరిసరాల్లో 700 ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 10వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. ఎర్ర కోటలో వేడుకలకు 20 నుంచి 22 వేల మంది ప్రజలు హాజరుకానున్నారు. వేడుకలకు హాజరయ్యేవారికి క్యూఆర్ స్కానింగ్ కోడ్ పాసులు జారీ చేశారు. స్నైపార్స్, షార్ప్ షూటర్లు, స్వాట్ కమండోలతో ప్రధాని సహా ప్రముఖులకు భద్రత కల్పించనున్నారు.ఆగస్టు 15న ఎర్రకోట సహా ట్రాఫిక్ విధుల్లో 3వేల మంది ట్రాఫిక్ పోలీసులు పాల్గొననున్నారు. ఎర్రకోట వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముగిసే వరకు "నో కైట్ ఫ్లయింగ్ జోన్" గా ఎర్రకోట పరిసర ప్రాంతాలు ఉండనున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఆగస్టు 2 నుంచి 16వ తేదీ వరకు ఢిల్లీలో రాజధానిలో పారాగ్లైడర్లు, హ్యాంగ్-గ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్‌లు డ్రోన్లు ఎగరవేయడాన్ని ఢిల్లీ పోలీసులు నిషేధించారు. ఎర్ర కోట పరిసరాల్లో కైట్ కాచర్స్ మోహరించారు. ఆగస్టు 15 వేడుకల భద్రతా ఏర్పాట్లను ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా పర్యవేక్షిస్తున్నారు.ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నాలుగు వేల మందికి పైగా ప్రత్యేక ఆహ్వానితులు హాజరుకానున్నారు. ప్రత్యేక ఆహ్వానితుల్లో విద్యార్థులు, పేదలు, మహిళలు, రైతులు, యువత, గిరిజనులు, కార్మికులు ఉన్నారు. పారిస్ ఒలింపిక్స్ బృందం కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నారు. ఆగస్టు 15 అతిథులను 11 కేటగిరీలుగా విభజించారు.



వ్యవసాయం రైతుసంక్షేమ వర్గం నుండి వెయ్యి మంది ఆహ్వానితులు, యువజన వ్యవహారాల నుంచి 600 మంది, స్త్రీ, శిశు అభివృద్ధి విభాగం నుంచి 300 మంది, పంచాయతీ రాజ్ నుంచి 300, గ్రామీణాభివృద్ధి నుండి 300 మంది, గిరిజన వ్యవహారాలు, పాఠశాల విద్య, అక్షరాస్యత సరిహద్దు రోడ్ల సంస్థ/రక్షణ మంత్రిత్వ శాఖల నుంచి 350 మంది, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, క్రీడల విభాగాల నుంచి 450 మంది ఆహ్వానితులు హాజరుకానున్నారు. అదేవిధంగా నీతి ఆయోగ్ నుండి 1,200 మంది ప్రత్యేక అతిథులు హాజరుకానున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి పీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత తమ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఎర్రకోట నుంచి తన ప్రసంగంలో వివరిస్తారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఎర్రకోట నుంచి రోడ్‌మ్యాప్ ను మోదీ ప్రకటిస్తారు. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి పై మోదీ ప్రసంగించనున్నారు.ప్రభుత్వ గత విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలు, ప్రభుత్వ విధానాలను వివరిస్తూ స్వాతంత్ర్య సమరయోధులకు మోదీ నివాళులర్పించనున్నారు.

## విశాఖ ఎమ్మెల్సీ ఉపఎన్నికకు టీడీపీ దూరం.. బొత్స గెలుపు లాంఛనమే



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ ఉపఎన్నికకు (వైజాగ్ ఎమ్మెల్సీ ఎన్నికలు) టీడీపీని ఎన్డీఏ కూటమి దూరంగా ఉండనుంది. ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించింది. విశాఖ జిల్లా నేతలతో చర్చించిన అనంతరం సీఎం చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉపఎన్నికల్లో పోటీచేయాలా లేదా అనే విషయంపై కూటమి పార్టీలు తర్జనభర్జన పడ్డాయి. సరైన బలం లేకపోవడంతో చివరికి పోటీ నుంచి తప్పుకున్నాయి. ప్రస్తుతం వైసీపీ నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఒక స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉన్నారు. మంగళవారంతో నామినేషన్ల గడువు ముగిసింది. సోమవారం బొత్స తన నామినేషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే.కాగా, ఇప్పటికే టీడీపీ పోటీ నుంచి తప్పుకున్నది. ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా తన నామినేషన్‌ను ఉపసంహరించుకుంటే బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. అలాకాకుండా ఇండిపెండెంట్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోకపోయినా ఆయన విజయం లాంఛనమే కానున్నది. ఎందుకంటే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో మొత్తం 840 ఓట్లు ఉన్నాయి. వాటిలో 11 ఖాళీలు ఉన్నాయి. ఇక మిగిలినవాటిలో విపక్ష వైసీపీకి 615 మంది ప్రజాప్రతినిధులు ఉండగా, టీడీపీకి 214 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఇరు పార్టీల మధ్య 400 మంది వ్యత్యాసం ఉన్నది. ఈ నేపథ్యంలో బొత్స గెలుపు సులభం.

## స్వచ్ఛదనం..పచ్చదనం విజయవంతం

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విజయవంతమైందని, ఇందుకు కృషి చేసిన అందరికి అభినందనలని ఇదే స్ఫూర్తిని సర్పంచ్ ఎన్నికల వరకు కొనసాగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కోరారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై జిల్లా పంచాయతి, గ్రామీణాభివృద్ది శాఖ అధికారులతో మంళవారం సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వాహణలో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుద్య కార్మీకుల వరకు బాగా కష్టపడ్డారన్నారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందికి ఆగస్టు 15న సన్మానిస్తామన్నారు. గతంలో పోలిస్తే ఎక్కువ పని జరిగిందని, మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛదనంపై మరింత శ్రద్ద పెరగాలని, మండలాల వారిగా దీనిపై సమీక్షలు చేసి సమగ్ర నివేదికలివ్వాలని అధికారులను కోరారు.ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. పాములతో ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున గురుకుల పాఠశాలలు, హాస్టల్స్, కార్యాలయాలు సహా పబ్లిక్ ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు పొదలు తొలగించాలన్నారు. పారిశుధ్యం మీద దృష్టి సారించాలని సూచించారు. పారిశుద్య లోపాలపై వార్తలు వస్తే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు వస్తే అధికారులు ప్రజలకు వాస్తవాలు తెలపాలని, ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోండన్నారు. సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలన్నారు.పంచాయతీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్, చేసిన పనుల వివరాలను నివేదించాలని, ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్దం చేసి పంపిణి చేయాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటి మందికి చేర్పాలని, మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని, అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళాశక్తిలో చేర్చించాలని ఆదేశించారు.

### స్మితా సబర్వాల్‌పై చర్యలు కోరుతూ పిల్

హైదరాబాద్,దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ ఐఏఎస్ స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిల్ దాఖలైంది. సామాజికవేత్త వసుంధర పిటిషన్ దాఖలు చేశారు. స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని యూపీఎస్సీ చైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. అయితే.. ఈ సందర్భంగా కోర్టు కొన్ని కీలక ప్రశ్నలు సంధించింది. పిటిషనర్‌కు ఉన్న అర్హతను హైకోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ ఒక వికలాంగులారని అడ్వకేట్ తెలిపారు. పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

## కాంగ్రెస్‌లో పదవుల జాతర..



హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ కు కొత్త అధ్యక్షుడు రాబోతున్నాడా. టీపీసీసీలో పదవుల పండగ ఉండబోతోందా. పార్టీ పదవులతో పాటు కేబినెట్, నామినేటెడ్ పోస్టులు, పదవుల భర్తీపైన కసరత్తు జరుగుతోందా. పార్టీ పదవులు ఎవరిని వరించనున్నాయి. పదవుల భర్తీపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొందా..? అంటే అవుననే సమాధానం వస్తోంది.తాజాగా తెలంగాణ కాంగ్రెస్ లో పదవుల భర్తీ ప్రక్రియపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నుంచి బుధవారం హైదరాబాద్ రానున్నారు. సీఎం రాగానే పదవుల భర్తీపై కసరత్తు మొదలు పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల 17వ తేదీ తర్వాత టీపీసీసీలో పదవుల పండగ ఉంటుందని హస్తం నేతలు చెబుతున్నారు. పీసీసీ చీఫ్ పదవి కోసం కసరత్తు పూర్తైనట్లు, పీసీసీ చీఫ్ గా బీసీ సామాజికవర్గం నుంచి మధుయాష్కి గౌడ్ దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇక వర్కింగ్ ప్రెసిడెంట్లుగా.. అన్ని ప్రధాన సామాజికవర్గ నేతలకు ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ విత్ ఆర్గనైజేషన్ గా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని, ప్రచార కమిటీ ఛైర్మన్ గా జగ్గారెడ్డిని నియమించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా పలువురు కీలక నేతలకు ఏఐసీసీ కార్యదర్శులుగా ప్రమోషన్ వచ్చే సూచనలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా కేబినెట్ విస్తరణ కోసం కసరత్తు పూర్తైనట్లు సమాచారం. ఖాళీగా ఉన్న 6 క్యాబినెట్ బెర్తులలో 4 మంత్రి స్థానాలను భర్తీ చేసేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. రెండు బెర్తులను ఖాళీగా ఉంచనున్న కాంగ్రెస్ హైకమాండ్.. సామాజికవర్గాలను దృష్టిలో పెట్టుకుని క్యాబినెట్ విస్తరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది.మంత్రి పదవుల రేసులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, శ్రీహరి ముదిరాజ్, ప్రేమ్ సాగర్ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాలు నాయక్, మదన్ మోహన్ రావు పోటీలో ఉన్నారు. నామినేటెడ్ పదవుల కోసం పలువురు ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే కొన్ని కార్పొరేషన్ పదవులు ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉండగా.. ఎన్నికల తర్వాత మరికొన్ని పదవులు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. మొత్తంగా టీపీసీసీలో పార్టీ పదవులతో పాటు కేబినెట్, నామినేటెడ్ పోస్టులు ఎవరిని వరిస్తాయో అన్నది ఆసక్తికరంగా మారింది.

### గొలుసుకుట్టు చెరువులకు రక్షణ

హైదరాబాద్, గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని, అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. సోమవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని, పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామని, పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలు సహకరిస్తున్నామని, బస్తీ వాసుల మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలని, నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి ఒప్పందం లేదని, చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు.



తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు అయినటువంటి ఏం నరేందర్ రెడ్డి గారిని తమ నివాసం దగ్గర కలిసి తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్వోద మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డ్ ఏర్పాటు చేయకపోవడం వలన భూదాన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించడానికి ప్రభుత్వము వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. పేదలకు చెందవలసిన భూదాన భూములు భూస్వాములు భూభాకాసురుల పాల్ అవుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. గత ప్రభుత్వము బోర్డ్ ను రద్దుచేసి భూముల విషయంలో నిర్లక్ష్యం చేసిందని ఆయన అన్నారు. కాబట్టి సర్వ సేవ సంఘ్ ఆధ్వర్యంలో భూదాన్ యజ్ఞ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి అనుకూలంగా స్పందించిన ఆయన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ,రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్వోదయ మండలం రాష్ట్ర నాయకులు టి జి జయంత్ ,గిరిప్రసాద్ మహేష్ పాల్గొన్నారు

## సంపాదకీయం

**బుధవారం 14-08-2024**

# మేధావులకు నిజాయితీ అక్కరలేదా?

ఏది ఉన్నా లేకున్నా నిజాయితీ లేనివారిని మేధావులు అనవచ్చునా? తెలంగాణలో మేధావుల పేరుతో ఒక బృందం చెలామణి అవుతున్నది. సాధారణ నిర్వచనాల ప్రకారం చూసే వారు మేధావులే. బాగా చదువుకున్నవారు. యూనివర్సిటీలలోనో, బయటనో పెద్ద ఉద్యోగాలు చేసినవారు. లేదా ఇంకా చేస్తున్నవారు. సెమినార్లలో, వర్క్‌షాప్‌లలో, సభలలో వారు గొప్పగా ఉపన్యసిస్తారు. అద్భుతమైన థియరీలు చెప్తారు. సునిశితమైన విశ్లేషణలు చేస్తారు. అంతా ప్రజల కోసమంటారు. మేధావులైనవారికి ఇంతకన్నా ఇంకేమి కావాలి? అందువల్ల వీరిని మేధావులని తప్పకుండా ఒప్పుకోవాలి. అయితే, మేధావులైనవారికి బహుశా మరొక లక్షణం కూడా కావచ్చు. అది నిజాయితీ. ఈ మాట అనటం ఎందుకంటే, ప్రజలు ఇతరత్రా ఎవరికి ఏ లక్షణాలున్నా గుర్తించి మెచ్చుకుంటూనే, నిజాయితీ అన్నది లేకుంటే మాత్రం పెదవి విరిచి కొట్టివేస్తారు. మేధావుల మేధావితనానికి, గౌరవనీయతకు, విశ్వసనీయతకు నిజాయితీ అన్నది చివరి గీటురాయి అవుతుంది. తెలంగాణ ఎ ఇప్పుడు నిర్దిష్ట అంశాలలోకి వెళ్దాము. ఈ మేధావులు గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను వ్యతిరేకించి, కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రచార రథాలకు జెండాలు ఊపి మరీ ప్రచారాలు చేశారు. సమస్య అది కాదు. అది వారి అభిప్రాయం, స్వేచ్ఛ. అదం తా వారు ప్రజల మేలను కోరి చేశారనుకోవాలి. అదేవిధంగా మరొకవైపు ప్రజలు తమ తమ కారణాల వల్ల బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారు. ప్రజాస్వామ్యంలో అది ప్రజల స్వేచ్ఛ. ఇంతవరకు దేని గురించి కూడా ఆక్షేపించవలసిందేమీ లేదు. విషయం ఆ తర్వాత నుంచి మొదలవుతుంది. ఎన్నికల ప్రజాస్వామ్యంలో ఒక గెలిచిన పార్టీకి, ప్రజలకు మధ్య కాంట్రాక్టు ఒకటి ఏర్పడుతుంది. అధికారపక్షం ఆ కాంట్రాక్టు ప్రకారం నడుచుకుంటే ప్రజలు హర్షిస్తారు. లేనప్పుడు నిరసిస్తారు. ఇటువంటి కాంట్రాక్టు స్థితిలో జెండా మేధావుల వ్యవహరణ ఎలా ఉండాలి? ఏ విధంగా ఉం డాలని స్వయంగా వారనుకుంటున్నారు? ఆలోచన ప్రకారమైతే, వారు జెండాలూపింది ప్రజల కోసమే అయినపక్షంలో, కాంట్రాక్టు భంగపడుతున్నదని భావించడం మొదలైనప్పుడు తాము కూడా ఆ ప్రజల పక్షాన నిలవాలి. లేక కాంట్రాక్టుకు భంగం ఏమీ కలగటం లేదని వారికి తోచినట్లు అదే మాట ప్రజలకు వివరించాలి. లేదా కాంట్రాక్టు చక్కగా అమలవుతున్నదనుకున్నా ప్రభుత్వాన్ని ధైర్యంగా బలపరచాలి. కాంట్రాక్టు అమలుకు ఇంకా సమయం అవసరమని, ప్రజలు కొంత ఓపిక పట్టాలని అనిపించితే అదైనా చెప్పాలి. ఈ నాలుగు కాకుండా, తాము అనేక థియరీలు చదివిన మేధావులు గనుక, ఇతర పద్ధతులు ఏమైనా ఉంటే ఉండాలి. కానీ వారు ఏది చేయటం లేదు. సమస్య అక్కడే వస్తున్నది. ఇంతకూ వారు జెండాలూపి ప్రభుత్వం మారాలని ప్రజలకు సలహా ఇచ్చింది ప్రజలపై ప్రేమ వల్లనా లేక కాంగ్రెస్ పట్ల ప్రేమతోనా? అనే అనుమానాలు మొదలయ్యేది అటువంటప్పుడే. అది గ్రహించలేని వారేమీ కాదు వీరు. అయినా మౌనంగానే మిగిలిపోతే రోజులు గడిచి న కొద్దీ ఈ అనుమానాలు సహజంగానే బలపడుతాయి. ప్రజలకు పరిపాలనాపరమైన కాంట్రాక్టు అధికారపక్షంతో అయితే, నైతికమైన కాంట్రాక్టు ఈ జెండా మేధావులతో ఉంటుంది. సమాజంలో మేధావులది ఒక ప్రత్యేక స్థానం గనుక. ఇందుకు ఒక పోలిక చెప్పాలంటే, ఒక ఉత్పత్తికి ఫలానా మంచి గుణాలు లేకపోయినా ఉన్నాయంటూ ప్రచారాలతో ప్రమోట్ చేసే సినీతారలకు నైతిక బాధ్యత ఉండటం వంటిదన్న మాట. వారికి అటువంటి బాధ్యత కోర్టులు తీర్పు చెప్పాయి కూడా. అటువంటి సందర్భాలలో కొందరు తారలు, క్రీడాకారులు ఆ ప్రచారాల నుండి ఉపసంహరించుకునే నిజాయితీ చూపటం మనకు తెలుసు. లేని మరికొందరు ఏవో ప్రయోజనాల కోసం అట్లానే నిజాయితీ కొనసాగుతున్నారు. వారి గురించి ఏమనుకుంటాము? ప్రజల బాగోగులతో నిమిత్తం లేకుండా వారి కంపెనీలతో కాంట్రాక్టులే వారికి ముఖ్యం అనుకుంటాము. ఈ మేధావుల విషయంలోనూ అట్లాగే భావి ంచవలసి వస్తుంది. అటువంటి అనివార్య స్థితిని సృష్టిస్తున్నది వారే. ఆ పని ఇతరులు చేసినప్పటికీ పట్టించుకోనక్కర్లేదు. కానీ మేధావులనేవారు చేయడమంటే వారిని ఏమనాలో తోచదు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా, ద్వంద్వ ప్రమాణాలు లేకుండా, కపట బుద్ధి లేకుండా ఉండాలని కోరటం తప్పు. ఇప్పుడు కొన్ని విషయాలు చూడండి. ఎన్నికల సమయంలో ప్రజలకు, కాంగ్రెస్‌కు మధ్య కాంట్రాక్టు జరిగింది. అందుకు జెండా మేధావులు తమ ప్రచారాల కారణంగా పరోక్ష సంధానకర్తలయ్యారు. చెప్పుకోవలసిన విషయాలు చాలానే ఉన్నాయి గాని ముఖ్యమైన కొన్నింటిని చూద్దాము. వాటిని ముఖ్యమని పరిగణించడం వలన, తెలంగాణ ప్రజలలోని పెద్ద సంఖ్యల వారితో నిమిత్తం ఉంది. వారి జీవితాలలో అవి చాలా ముఖ్యమైన విషయాలు. వాటిలో ఉద్యోగ నియామకాలు ఒకటి. రైతాంగం కోసం చేస్తామన్నవి మరొకటి. పేదల సంక్షేమ సంబంధమైనవి మూడవది. ఈ మూడింటిని మాత్రం చెప్పుకుందాము. ఉద్యోగాలకు సంబంధించి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఈ విధంగా ఉంది. 'అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా, స్పెషల్ డిపార్టుమెంట్ నియామకాల మిషన్ ద్వారా చేపట్టబడుతాయి. దరఖాస్తుదారులు ఎవ్వరూ ఒక్క రూపాయి ఫీజు కట్టవలసిన అవసరం లేదు.' కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ 7న ఏర్పడింది. ఈ వ్యాసం రాసే రోజుకు 8 నెలల 5 రోజులు పూర్తయ్యాయి. ఇంకా మిగిలింది 3 నెలల 25 రోజులు. గడిచిన 8 నెలల 5 రోజులలో ప్రస్తుత ప్రభుత్వం తన వైపు నుంచి ఇచ్చిన ఉద్యోగాలు శూన్యం. అనగా, తక్కిన 3 నెలల 25 రోజులలో ఇవ్వవలసినవి 2 లక్షలు. ఆరు గ్యారెంటీలలో భాగంగా బాండ్‌పేపర్‌పై రాసి, సంతకం చేసి, రాహుల్‌గాంధీతో చెప్పి, ఇంటింటికి వెళ్లి హామీ ఇచ్చిన మొత్తం 2 లక్షలన్నమాట. ఇక ఇందుగురించి జరుగుతున్న వాటిని మాట్లాడుకోవాలంటేనే అలసట కలుగుతోంది. ఇంత సుదీర్ఘకాలంలో ఒక్కటంటే ఒక్క కొత్త ఉద్యోగమైనా ఇవ్వకపోవటమే గాక, గత ప్రభుత్వ ఉద్యోగాలు 30 వేలను తమవని నిర్భయంగా అబద్ధపు మాటలు పదే పదే చెప్తున్నారు. చివరికి అసెంబ్లీలోనూ గవర్నర్‌తో అదే అబద్ధం చెప్పారు, బడ్జెట్ ప్రసంగంలో సైతం అబద్ధమాడారు. అది అబద్ధమని స్వయంగా నిరుద్యోగులే తిరస్కరిస్తున్నా ధోరణి మారటం లేదు. ఒక్క ఉద్యోగమిచ్చినట్లు రుజువు చేసినా తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అసలు రాజకీయాలనే వదిలివేయగలనని కేటీఆర్ పలుమార్లు సవాలు చేసినా ప్రభుత్వ పెద్దల నుంచి స్పందన లేదు. ఇది చాలదన్నట్లు, రాబోయే 90 రోజుల్లో 'మరో 30' ఉద్యోగాలిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జూలై 26న వేళ ప్రకటన. ఆ విధంగా జరుగుతుందనుకుంటే ఇంకా లక్షా డబ్బు వేల ఉద్యోగాలు, వాటి గడువు కేవలం 72 రోజుల సమయం మిగులుతుంది. ఇంతకుముందే, అసలు ఏడాది గడవంటూ మొదలైన నెలన్నరకే సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జనవరి 24న మాట్లాడుతూ, చదువుకున్న వాళ్లందరికీ ఉద్యోగాలు సాధ్యం కాదని, అర్హులైన వారికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు మాత్రం ఇవ్వగలమని స్పష్టం చేశారు. ప్రభుత్వపు అసలు ఆలోచనలు బయటపెట్టారు.

# ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !



న్యూఢిల్లీ,ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా వివ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జిఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించ డం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలి గారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖ్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ది పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోడీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

# బోగస్ కార్డుల ఏరివేత ఇలా? అప్షన్ల ఎంపికకు సర్కార్ కసరత్తు!




హైదరాబాద్,తెలంగాణలో మొత్తం 83.04 లక్షల కుటుంబాలుంటే.. రేషన్ కార్డులు మాత్రం 89.69 లక్షలు ఉన్నాయి. బోగస్ లేదా, డబుల్ రేషన్ కార్డులు భారీగా ఉన్నాయని అర్థమవుతున్నది. మరోపై రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నవారు మరో పది లక్షలకు పైగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కార్డుల జారీ, బోగస్ కార్డుల తొలగింపు రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా మారనున్నాయి. కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. అయితే రాష్ట్రంలో ఇప్పటికే లక్షల్లో ఉన్న బోగస్ కార్డుల ఏరివేత ఎలా? అన్నది కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాలుగా మారింది. రేషన్ బియ్యంతోపాటు ఇతర సరుకులను ఈ రేషన్ కార్డుల ద్వారా సబ్సిడీ ధరలకు అందిస్తారు. అయితే.. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి పనుల కోసం వచ్చి ఇక్కడ స్థిరపడినవారు సైతం కార్డులు పొందారని తెలుస్తున్నది. ఈ విషయాన్ని ఇటీవల సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ కూడా నిర్ధారించుకున్నది. మరోవైపు కొంతమందికి డబుల్ రేషన్ కార్డులు (double ration cards) ఉన్నాయన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇవి కాకుండా ఆదాయ వర్గాల వారు కూడా ప్రభుత్వ రాయితీలు పొందడానికి అక్రమంగా రేషన్ కార్డులు తీసుకున్నారన్న సందేహాలున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం, ఇతర సరుకులను అయాచితంగా పొందడానికి కొంత మంది బోగస్ రేషన్ కార్డులు తీసుకున్నారన్న విమర్శలున్నాయి. ఇలా వివిధ రకాలుగా పొందిన అనర్హుల రేషన్ కార్డులను ఏరివేయడం సర్కారుకు సవాలుగా మారింది.

జనాభా 3.77 కోట్లు.. 83 లక్షల కుటుంబాలు

3.77 కోట్ల జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో 83.04 లక్షల కుటుంబాలు (83.04 lakh families in Telangana) ఉన్నాయి. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ నెలలో విడుదల చేసిన తెలంగాణ ఎట్ గ్లాన్స్ (Telangana at Glance) పేర్కొంటున్నది. గ్రామాల్లో 51.69, పట్టణాల్లో 31.35 కుటుంబాలున్నాయని తెలిపింది. విచిత్రంగా తెలంగాణలో ఉన్న కుటుంబాల కంటే అధికంగా రేషన్ కార్డులున్నాయి . రాష్ట్రంలో ధనికులు, మధ్యతరగతి, పేదలు, ప్రభుత్వ ఉద్యోగులు, టాక్స్ పేయర్లు (tax payers) అందరు కలిపి 83.04 కుటుంబాలుంటే రేషన్ కార్డులేమో 89.96 లక్షలున్నాయి. ఇప్పటికే ఉన్న కుటుంబాల కంటే అదనంగా 6.65 లక్షల రేషన్ కార్డులు తెలంగాణలో ఉన్నాయి. రాష్ట్రంలో 68,99,976 మంది రైతులు ఉన్నారు. ఇందులో 66.63 లక్షల మంది రైతులకు 10 ఎకరాలలోపు భూమి మాత్రమే ఉన్నది. అయితే ఇందులో ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ముగ్గురికి కూడా భూమి ఉన్నది. ఈ విషయం రుణమాఫీ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసిన లెక్కల్లో వెలుగు చూసింది. ఇలా లెక్కించినప్పుడు ఒక్క కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పేరున ఉన్న వ్యవసాయ భూమిని కలిపితే 10 ఎకరాలు దాటిన ఆ కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు రాదు.. అదే విధంగా భూమి యజమానుల్లో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఇలాంటి వారిని మినహాయిస్తే దాదాపు 10 లక్షల మంది భూ యజమానులకు రేషన్ కార్డు మినహాయింపు జరిగే అవకాశం ఉంది. గత ప్రభుత్వం అనేక ఏళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయలేదన్న విమర్శలున్నాయి. గత ప్రభుత్వంలో అనేక మంది ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూపులు చూశారు కూడా. అసెంబ్లీ ఎన్నికల తరువాత కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో రేషన్ కార్డుల దరఖాస్తులను కూడా స్వీకరించింది. దాదాపు 10 లక్షల మంది పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుదారులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తే 89.69 లక్షల కార్డులు కాస్తా.. 99.69 లక్షలు అవుతాయి. దీంతో తెలంగాణలో ఉన్న కుటుంబాల కంటే రెట్టింపు రేషన్ కార్డులు గణనీయంగా పెరిగిపోతాయి. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని భావిస్తున్న కాంగ్రెస్ సర్కారు ఏ విధంగా బోగస్, డూప్లికేట్ కార్డులకు చెక్ పెట్టాలన్న దిశగా కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో బోగస్ కార్డుల ఏరివేతనే పెద్ద సవాలుగా మారనున్నది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ ఇతర రాష్ట్రాల వారిని గుర్తించి, వారి కార్డులను తొలగించాలని నిర్ణయించింది. అలాగే డూప్లికేట్‌లను గుర్తించడానికి వీలుగా సాఫ్ట్‌వేర్‌ను వినియోగించాలన్న ఆలోచనలో ఉన్నది. అలాగే ఈ కేవైసీ చేయించాలని నిర్ణయించారు. ఇలా బోగస్, డూప్లికేట్లను ఏరివేయాలన్న నిర్ణయంతో సర్కారు ఉన్నది. మరో వైపు కుటుంబ ఆదాయ పరిమితిని కూడా కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో మూడున్నర ఎకరాల మాగాణి, ఏడున్నర ఎకరాల మెట్ట, ఏడాదికి లక్షన్నరలోపు ఆదాయం ఉండాలని పేర్కొన్నది. అదే పట్టణాల్లో అయితే.. ఏడాదికి రెండు లక్షల ఆదాయం పరిమితిని విధించింది. వాస్తవంగా పెరిగిన ధరలను పరిశీలిస్తే ఆదాయ పరిమితిని కూడా పెంచాలన్న డిమాండ్ వస్తోంది. పట్టణాలలో నెలకు రూ. 20 వేలు సంపాదించినా కుటుంబాన్ని నడపడం కష్టమని అంటున్నారు. ఆదాయ పరిమితిని కేరళ తరహాలో ఏడాదికి మూడు నుంచి నాలుగు లక్షల వరకు విధించాలన్న డిమాండ్ తెలంగాణ ప్రజల నుంచి వస్తోంది. అలా అయితే నిజంగా రేషన్ అవసరమైన కుటుంబాలకు రేషన్ ఇచ్చిన వారు అవుతారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరో వైపు బోగస్ రేషన్ కార్డులను యుద్ధ ప్రాతిపదిక ఏరియాలని తెలంగాణ సమాజం డిమాండ్ చేస్తోంది.

## పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టులో ఉపశమనం

న్యూఢిల్లీ,నకిలీ ధ్రువపత్రాలతో ఐఏఎస్ ఉద్యోగం పొందిందన్న ఆరోపణ ఎదుర్కొంటున్న పూజా ఖేడ్కర్ కు ఢిల్లీ హైకోర్టు నుంచి ఉపశమనం లభించింది. ఆమె అరెస్టుపై స్టే ఇచ్చింది. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో నకిలీ ధ్రువపత్రాలతో ఉత్తీర్ణత సాధించిందన్న ఆరోపణపై ఢిల్లీ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా ముందస్తు బెయిలు కోరుతూ పూజా ఖేడ్కర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆమె అరెస్టుపై ఆగస్టు 21 వరకు స్టే ఇచ్చింది కోర్టు. అంతేకాక ఊరట ఇవ్వడాన్ని నిరాకరించిన ట్రయల్ కోర్టు తీర్పును తప్పుపట్టింది. ఇదివరలో పూజా ఖేడ్కర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్ ను పటియాలా హౌజ్ కోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు.

# కవితకు దక్కని ఊరట

న్యూఢిల్లీ, సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది. సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం. ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జిషీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

# భారీ స్కెచ్...

హైదరాబాద్,రాష్ట్ర రాజకీయాలతో బీఆర్ఎస్ నేతలు నలిగిపోతున్నారు. ఎప్పుడు ఏ నిమిషంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో జంప్ చేశారు. రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లి రాగానే మరి కొందరు నేతలు పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నారు. అప్పటిదాకా పార్టీ మారనని హామీ ఇస్తున్న నేతలు రాత్రికి రాత్రే మనసు మార్చేసుకుంటున్నారు. గుట్టుగా చడీచప్పుడు కాకుండా పార్టీ కండువాలు మార్చేసుకుంటున్నారు. రోజురోజుకూ తలనొప్పిగా తయారవుతున్నారు నేతలు. దీనితో కేసీఆర్ కొత్తగా ఓ భారీ స్కెచ్ వేశారు. వలసలను నియంత్రించడానికి ఏకంగా విదేశాలకు పయనమయ్యేందుకు సిద్ధం అవుతున్నారు.

విదేశానికి వెళ్లే యత్నం

ఎవరికీ అనుమానం కలగకుండా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు విదేశాలకు టిక్కెట్లు బుక్ చేసినట్లు సమాచారం. వీరంతా ఒక్కసారే వెళితే అనుమానం వస్తుందని భావించి ఒక్కో టీమ్ గా విభజించి మరీ పంపుతున్నారు. ముందుగా అక్కడికి కేసీఆర్ చేరుకుంటారు. వీళ్లందరితో పాటు కేటీఆర్, హరీష్ లుకూడా అక్కడికి చేరుకుంటారని సమాచారం. అయితే ఈ విషయాలను గోప్యంగా ఉంచాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. ముఖ్యంగా కింది స్థాయి నేతలకు కూడా ఈ విషయాలు తెలియకుండా విదేశాలకు పయనమయ్యేందుకు సిద్ధం అవుతున్నారు. అక్కడే పార్టీ కీలక సమావేశం ఏర్పటు చేసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు విందు, వినోదాలు ఏర్పాటు చేసి పార్టీని ఎవరూ వీడకండి అంటూ వారికి భారీ ఆఫర్లు సైతం ఇవ్వనున్నారని సమాచారం. ఎలాంటి పరిస్థితి వచ్చినా కాంగ్రెస్ గానీ ఇతర పార్టీలకు గానీ వలస పోమని వారి వద్ద నుంచి స్పష్టమైన హామీ తీసుకుంటారని సమాచారం. ఇందుకు సంబంధించి వారు పార్టీ అధినేతలనుంచి ఏమి కోరుకుంటున్నారు? ఏమి ఆశిస్తున్నారో విషయాలను రాబట్టి వారిలోని అసంతృప్తిని చల్లబరిచే ప్రయత్నం చేస్తారట. మామూలుగా ఇక్కడే లోకల్ గా సమావేశం ఏర్పాటు చేస్తే పలువురు నేతలు డుమ్మా కొట్టే ఛాన్స్ ఉంది. పైగా ఇక్కడ విషయాలన్నీ ఆఘమేఘాలమీద లీక్ అవుతున్నాయి. అందుకే గులాబీ బాస్ కేసీఆర్ ఇప్పుడు సీరియస్ గా ఈ అంశంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

కొంత కాలం వలసలకు చెక్

విదేశానికి వచ్చిన నేతలు ఎలానూ మీటింగును తప్పించుకునే పరిస్థితి ఉండదు. పైగా తమ మనసులోని మాటను నిర్మొహమాటంగా అగ్రనేతలకు చెప్పుకోవచ్చు. అయితే అందరినీ కలిపి మీటింగ్ ఏర్పాటు చేస్తారా లేక ఒక్కొక్కరితో విడివిడిగా మీటింగ్ ఏర్పాటు చేస్తారా అనేది సీక్రెట్. ఏది ఏమైనా వలసలను కొంత కాలం ఆపగలిగితే ఈ లోగా స్థానిక ఎన్నికలు వస్తాయి. అప్పుడు ఎలాగూ ఏదో ఒక పార్టీ అండ కావాలి కాబట్టి సొంత పార్టీనే నమ్ముకుంటారు. పైగా క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ కు ఎలాగూ మంచి క్యాడర్ ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించే సత్తా కూడా ఉంది. దీనితో వలస వెళ్లే నేతలు తమ మనసు మార్చుకునే అవకాశం కూడా ఉంటుందని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

పక్కా ప్లానింగ్

ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అన్నీ తానై నడిపించాలని..అటు కేటీఆర్, హరీష్ రావుల ప్రమేయం లేకుండా చాలా గుట్టుగా దీనిని సక్సెస్ చేయాలని కేసీఆర్ భావిస్తున్నారట. ఒక రకంగా చూస్తే రిసార్ట్ రాజకీయాల మాదిరిగానే భారీ స్కెచ్ వేశారు కేసీఆర్. అలాగే వీళ్లను ఉపయోగించుకుని పార్టీని వీడిన నేతలను కూడా తిరిగి ఘర్ వాపసీ ద్వారా వెనక్కి రప్పించే ఆలోచన చేస్తున్నారట కేసీఆర్. ఇందుకోసం భారీగానే డబ్బులు ఖర్చుపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి: మంత్రి

అమరావతి: వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సమీక్షలో శాప్ ఎండీ గిరీశా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 4గంటలకు రవాణా, ఆర్టీసీతో పాటు క్రీడలపై సీఎం చంద్రబాబు సమీక్ష ఉన్నందున ఈ మేరకు కసరత్తు

# కేటీఆర్ - హరీశ్ మధ్య కోల్డ్వోయిన వార్..



హైదరాబాద్,తమ మీదా.. తమ పార్టీ మీదా అదే పనిగా సోషల్ మీడియాలో దాడులు జరుగుతున్నాయని.. అబద్ధాల్ని.. అసత్యాల్ని అదే పనిగా వండి వారుస్తున్నట్లుగా కనిపిస్తున్నారు. ఈ అంశంలో మాజీ మంత్రి కేటీఆర్ దూకుడుగా తమ ఇమేజ్ ను డ్యామేజ్ చేసే వారికి అందించారు. అయితే.. కేటీఆర్ మిస్ అవుతున్న పాయింట్ ఏమంటే.. వారికి చెందిన మీడియా సంస్థలోనూ ఈ తరహా కథనాలు రాశారు. అంతేకాదు.. గులాబీ పార్టీ డీల్ చేసే సోషల్ మీడియా ఖాతాలు.. యూట్యూబ్ చానళ్లలో వారు వండి వార్చిన కథనాలకు ఆధారాలు.. సాక్ష్యాలు చూపించారా? అని ప్రశ్నిస్తున్నారు. తమ వరకు ఒకలా.. మిగిలిన వారి విషయంలో మరోలా వ్యవహరించే కేటీఆర్ తీరును తప్పు పడుతున్నారు.ఇంతకూ గులాబీ పార్టీలో తాజాగా జరుగుతున్న రాజకీయ పరిణామం.. ఆ పార్టీ నేతల మధ్య హాట్ టాపిక్ గా మారింది. గులాబీ పార్టీలో ఐదు పవర్ సెంటర్లు ఉంటాయన్నది బహిరంగ రహస్యం. అందులో కేసీఆర్.. కేటీఆర్.. కవిత.. హరీశ్ రావులతో పాటు సంతోష్ లు గురించి తెలుసుకున్నారు. మిగిలిన పవర్ సెంటర్ల సంగతి ఎలా ఉన్నా.. కేటీఆర్ - హరీష్ మధ్యన అధిపత్య పోరు నడుస్తూనే ఉందన్న వాదన తరచూ వినిపిస్తోంది. తాజాగా ఇది మరింత ఎక్కువైందంటున్నారు.ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకున్న ఒక కీలక పరిణామంలో తెలంగాణ శ్రీమండైన ప్రముఖుడి సంస్థకు చెందిన అంశంలో ఈ ఇద్దరి మధ్య కోల్డ్వోయిన వార్ మరింత ఎక్కువగా ఉన్నట్లు చూపబడింది. సదరు సంస్థకు సంబంధించిన ఒక వివాదంలో రాజకీయంగా ముందుకు వెళ్లకూడదన్న స్టాండ్ హరీశ్ తీసుకుంటే.. కేటీఆర్ మాత్రం అందుకు భిన్నంగా చూపుతున్నారు. ఈ ఇష్యూపై రాజకీయంగా ముందుకు వెళ్లకూడదన్నది హరీష్ ఆలోచన అయితే.. అలాంటిదేమీ వద్దన్నట్లుగా కేటీఆర్ తీరు ఉందంటున్నారు.దీంతో.. ఈ ఇద్దరు భిన్నరీతిలో రియాక్ట్ కావటంతో గులాబీ నేతలు పలువురు ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు సమాచారం. ఈ మొత్తం ఎపిసోడ్‌లో గులాబీ పార్టీ మీడియా కూడా పక్షాన నిలిచినట్లుగా కేటీఆర్. ఒప్పందం హరీశ్ అసంత్రప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. విపక్షంలో ఉన్నప్పుడు కొన్ని పరిమితులను తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నది హరీష్ మాట అయితే.. అలాంటివేమీ ఉండవన్నట్లుగా కేటీఆర్ ఆలోచనగా ఉందంటున్నారు.మొత్తంగా ఈ ఎపిసోడ్ ఎక్కడి వరకు వెళుతుందనేది పింకీల మధ్య చర్చగా మారింది.

# సెబీ చీఫ్‌పై హిండెన్‌బర్గ్ మరిన్ని ఆరోపణలు

న్యూఢిల్లీ, తమ ఆరోపణలు ఖండిస్తూ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురీ బచ్, ఆమె భర్త ధావన్ చేసిన సంయుక్త ప్రకటన పలు కొత్త ఆసక్తికరమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నదని అమెరికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్‌కు చేరుకుంది. మాధవి బచ్ స్పందన ద్వారా అనామక బెర్ముడా/మారిషస్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్న బహిరంగంగా ధ్రువీకరిస్తున్నారని పేర్కొన్నారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరాధారమని, సెబీ విశ్వసనీయతను దెబ్బతీయడంతోపాటు వ్యక్తిత్వ హననానికి ప్రయత్నిస్తున్నట్లు ఉందని సెబీ చీఫ్ మాధవి బచ్ ఆదివారం ప్రకటన విడుదల చేసిన కొద్ది గంటల తర్వాతనే హిండెన్‌బర్గ్ ఎక్స్‌లో వరుసగా పలు పోస్టులు పెట్టారు. వారి స్పందనలో పలు ముఖ్యమైన అంగీకారాలు ఉండటంతోపాటు కొత్త ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని. బెర్ముడా/మారిషస్ ఫండ్స్‌లో పెట్టుబడులను తన భర్త చిన్ననాటి స్నేహితుడు నడుపుతున్నాడని ఆమె ధ్రువీకరించారని, ఆయన ఆ సమయంలో అదానీ గ్రూప్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారని. భారత్‌తో పాటు సింగపూర్‌లోని ఆమె కన్సల్టింగ్ సంస్థల డీల్ చేస్తున్న క్లయింట్ల వివరాలను స్పష్టంగా వెల్లడించాలని హిండెన్‌బర్గ్‌లో ఉంది. 2024, మార్చి 31 న తాజా షేర్ హోల్డింగ్ లిస్టు ప్రకారం 2017లో తాను సెబీ సభ్యురాలిగా అయిన తర్వాత తన భర్త 2019లో టేకోవర్‌లో చేసిన అగోరా అడ్వైజరీ లిమిటెడ్(ఇండియా)లో 99% మాధవి బ్యాచ్ పేరుపైనే ఆదాయం ఉంది, ప్రస్తుతం ఈ సంస్థ యాక్టివిటీగా గుర్తింపు పొందింది. అగోరా పార్ట్‌నర్స్ సింగపూర్‌లో 2022, 16 నుండి 100% షేర్ హోల్డర్‌గా ఆమె ఉన్నారని మార్చి. సెబీ చైర్‌పర్సన్‌గా నియమితులైన రెండు వారాల తర్వాతనే తన షేర్లను భర్త పేరుపై బదిలీ చేశారు. సెబీ చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు మాధవి బచ్ తన భర్త పేరుపై ఏ ఇతర వ్యాపారాల్లో ఉన్నారనే ప్రశ్నలు వస్తున్నాయని హిండెన్‌బర్గ్‌కు సంబంధించినది.

జేపీసీ వేయకుంటే దేశవ్యాప్త ఆందోళనలు

సెబీ చీఫ్‌పై ఆరోపణలు తీవ్రమైన అంశమని, జేపీసీ దర్యాప్తునకు కేంద్రం




అంగీకరించకుంటే దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హెచ్చరికలు జారీ చేశారు. అదానీ గ్రూపునకు ప్రధాని మోదీ సహకరిస్తున్నారని. మోదీ సర్కార్ చెప్పే 'అమృత్‌కాల్'లో ఏ సంస్థ కూడా పవిత్రంగా లేకుండా పోయిందని జైరాం రమేశ్. అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు విషయంలో సెబీ రాజీపడినట్టు కనిపిస్తున్న దర్యాప్తును సీబీఐ లేదా సిట్‌కు అప్పగించాలన్నారు. సెబీ సమగ్రతను పునరుద్ధరించడానికి చైర్‌పర్సన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చే యత్నాలు

జేపీసీ వేయాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తిరస్కరించారు. భారత ఆర్థిక వ్యవస్థ బలహీనపడాలని, స్టాక్ మార్కెట్ పడిపోవాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని. పెద్ద కుట్రలోనే హిండెన్‌బర్గ్ ఆరోపణలు, విపక్షాలు విమర్శలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, మోదీ సర్కార్‌ను అస్థిరపరిచే ప్రయత్నాల వెనుక హిండెన్‌బర్గ్‌లో ఇన్వెస్టర్‌గా ఉన్న బిలియనీర్ జార్జి సోరోస్ ఉన్నారని వస్తువు.

# గిరిజన నేతలపై కక్షసాధింపులు

రాంచీ, జైలునుంచి విడుదలయిన సందర్భంగా తన చేతిపై వేసిన జైలు ముద్రను చూపిస్తూ..ఇటీవల జార్ఖండా సిఎం హేమంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీ, దళిత నేతలపై మోడీ ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. ఇక తన పోరాటం దీనికి వ్యతిరేకంగానే సాగుతుందని అన్నారు. దేశంలో దళితులు, గిరిజనులు అధికారానికి దూరంగా ఉండేలా చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. అయితే జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనోవేదనను ఎదుర్కొన్నామనీ, తెలిపారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷-తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి



కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి, దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. హేమంత్ సోరేన్ చివరకు న్యాయ పోరాటం ద్వారా బెయిల్ తెచ్చుకున్నారు. జగన్, కెసిఆర్‌లతో పోలిస్తే హేమంత్ చేసిన నేరాలు పెద్దవేమీ కాదు. కఇదంతా కేవలం రాజకీయ దుర్బుద్ధితో చేసిందని హేమంత్ తాజాగా ఆరోపించారు. దీనిని రాజకీయంగానే పోరాడుతామని అన్నారు.

# వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది



ఏలూరు, వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరులో రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఏలూరు, అమలాపురంల్లో రైతులతో నేడు ఆయన సమావేశమయ్యారు.వైకాపా ప్రభుత్వ అరాచకంతో రాష్ట్రం ఆర్థికంగా చాలా వెనుకబడిందన్నారు. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు ఉంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విడుదల చేయాలని.. ఆమేరకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. కష్టకాలంలో ఉన్నా గత నెలలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేశామని.. ఇప్పుడు మిగిలిన రూ.674 కోట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 35,374 మంది రైతుల ఖాతాల్లో రూ.472 కోట్లు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు గోతాలు కూడా అందజేయలేదని విమర్శించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి చెప్పారు. నష్టపోయిన కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఏమాత్రం వెనుకాడబోమని.. చివరి గింజ వరకూ కొంటామని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో సివిల్ సప్లయిస్‌కు రైతులు ధాన్యం అమ్మారన్నారు. రైతులకు అప్పటి వైసీపీ సర్కారు నగదు చెల్లించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 వేల 724 మంది రైతులకు 1,674 కోట్లు రూపాయలు బకాయిలను జగన్ ప్రభుత్వం పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి దశలో 1000 కోట్లను రైతులకు పంపిణీకి ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టేసిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు డబ్బులు కూడా చెల్లించలేదన్నారు. రూ. 40,500 కోట్ల రుణాలు సివిల్ సప్లై సంస్థ పేరు మీద గత ప్రభుత్వం రుణాలు తీసుకుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థికంగా చేసిన అరాచకాలకు బ్యాంకులు భయపడిపోయాయన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక తాము ఫోన్ చేస్తుంటే బ్యాంకర్లు ఫోన్లు ఎత్తడం మానేశారని మనోహర్ తెలిపారు. రైతులకు ఎక్కడా ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ఎటువంటి కష్టాలు లేకుండా పని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో దళారులు స్వార్థంతో రైతులను ఇబ్బంది పెట్టారని.. వ్యాపారవేత్తలే కాదు.. రైతులు కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చెయ్యాలని.. దానికి అనుగుణంగా చర్యలు చేపట్టామని మనోహర్ పేర్కొన్నారు. ÷ుబోయే రోజుల్లో రైతులకు ధాన్యం అమ్మిన సొమ్ము 48 గంటల్లో చెల్లిస్తామని మనోహర్ తెలిపారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందజేస్తామన్నారు. రైతులు మిల్లర్లకు, దళారులకు, వ్యాపారవేత్తలకు భయపడాల్సిన పని లేదన్నారు. గతంలో రైతులకు ఇబ్బందులు కలిగించడానికి ధాన్యం కొనుగోలులో మిల్లుల చుట్టూ తిప్పారన్నారు. కంప్యూటర్ ఇచ్చిన చీటీల వలనే అలా జరిగిందని వైసీపీ నేతలు చెప్పుకొచ్చారన్నారు. కానీ అవి కంప్యూటర్ చీటీలు కాదని.. మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి వైసీపీ చేసిన కుట్ర అని పేర్కొన్నారు. బ్యాంకులకు పౌర సరఫరాల సంస్థ చెల్లించాల్సిన బకాయిల్లో మార్చి 30వ తేదీనాటికి 10 వేల కోట్ల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటుందన్నారు. రైతులకు పంట బీమా ప్రీమియంను ఉచితంగా ప్రభుత్వమే చెల్లించేలా యోచన ఉందన్నారు.

# వైసీపీ వర్సెస్ టీడీపీ-'హెలికాప్టర్ రాజకీయం'



అమరావతి,అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీల మధ్య హెలికాప్టర్ రాజకీయం తెరమీదికి వచ్చింది. ఇప్పటి వరకు టీడీపీ దూకుడుగా విమర్శలు చేస్తూ.. శ్వేత పత్రాల రూపంలో జగన్‌ను ఏకేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని, దౌర్భాగ్య పాలనతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని చంద్రబాబు పదే పదే చెప్పు కొస్తున్నారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలను చూస్తుంటే భయం వేస్తోందని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. ఖజానాలో రూపాయి కనిపించడం లేదని.. అప్పులు మాత్రమే కనిపిస్తున్నాయని చెప్పుకొచ్చారు.ఇక, ఎన్నికల సమయంలో వైసీపీ అధినేత, అప్పటి సీఎం చిన్నపాటి దూరాలకు కూడా హెలికాప్టర్‌ను వినియోగించిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించిన విషయం తెలిసిందే. కేవలం 5 కిలో మీటర్ల దూరాన్ని కూడా కారులో ప్రయాణం చేయలేని యువ ముఖ్యమంత్రి అంటూ సెటైర్లు వేశారు. ఇది కూడా నిజమే. అప్పట్లో జగన్ ఏ చిన్నపాటి ప్రయాణం చేయాల్సి వచ్చినా హెలికాప్టర్ వినియోగించి.. రూ. లక్షల రూపాయలు ఖర్చు చేశారు. దీనిపై విమర్శలు వచ్చినా ఆయన పెద్దగా పట్టించుకోలేదు.కట్ చేస్తే.. ఇప్పుడు చంద్రబాబు వచ్చింది. చంద్రబాబు అధికారం చేపట్టిన 62 రోజుల్లో 23 సార్లు హెలికాప్టర్ వినియోగించారన్నది వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణ. పైగా.. అత్యంత తక్కువ దూరాలకు ఆయన కూడా హెలికాప్టర్ వినియోగించారని.. అప్పుడు చెప్పిన నీతులు ఇప్పుడు ఏమయ్యాయంటూ.. సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం నుంచి సచివాలయానికి (3.5 కిలోమీటర్ల దూరం) కూడా హెలికాప్టర్‌పై వెళ్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.అలానే.. ఎప్పుడు విమానాశ్రయానికి వెళ్లాల్సి వచ్చినా.. ఉండవల్లి నుంచి 23 కిలో మీటర్ల దూరంలోని గన్నవరం విమానాశ్రయానికి హెలికాప్టర్‌నే వినియోగిస్తున్నారని లెక్కలతో సహా వైసీపీ సోషల్ మీడియా వెల్లడించింది. ఒకవైపు ఖజానా ఖాళీ అంటూనే మరోవైపు ఇలా.. ఇష్టానుసారంగా హెలికాప్టర్‌ను వినియోగించడం ఏంటన్నది వైసీపీ నాయకులు సంధిస్తున్న ప్రశ్న. అంతేకాదు.. గతంలో జగన్‌ను విమర్శించిన చంద్రబాబు వాటిని మరిచిపోయారా? అని నిలదీస్తున్నారు. దీనికి టీడీపీ ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

## రేవంత్‌పై సోషల్ మీడియాలో కారుకూతలు

హైదరాబాద్,రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న రేవంత్‌పై సోషల్ మీడియాలో కారుకూతలు కూస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అమెరికా పర్యటన విజయవంతం కావడం బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేశారన్నారు. పెట్టుబడులకు తెలంగాణను స్వర్గంగా మార్చుతున్నారని అన్నారు. సూటు బూటు వేసుకొని దావోస్ వెళ్లిన కేటీఆర్ ఎన్ని కంపెనీలను తెలంగాణకు తెచ్చారని ప్రశ్నించారు. కేటీఆర్ ఏంవోయూ కుదుర్చుకున్న కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీలకు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించలేదని విమర్శించారు. రేవంత్ సక్సెస్ తక్కువ చేసి చూపించేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా కష్టపడుతోందని వ్యాఖ్యలు చేశారు. బుర్రలేని వాళ్ళు కేటీఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారన్నారు. అంగుళం భూమి కేటాయించకముందే మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తప్పులు చేసి తీహార్ జైల్లో ఎవరున్నారో ప్రజలకు తెలుసన్నారు. కేటీఆర్ పదేండ్ల సూటు బూటు హడావిడికి రేవంత్ కేవలం 8 నెలల్లోనే సమాధానం చెప్పారని అన్నారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాలు, మరోవైపు ప్రైవేట్ ఉద్యోగాల కల్పన చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూడు సార్లు దావోస్ పోయి కంపెనీలు తెచ్చానన్న కేటీఆర్ దానిలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# భద్రతపై రాద్ధాంతం చేస్తున్న జగన్

రాజమహేంద్రవరం: వైకాపా అధ్యక్షుడు జగన్ సెక్యూరిటీని తాము తగ్గించలేదని.. భద్రత కుదించారంటూ ఆయన అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'సెక్యూరిటీ లేకపోతే ప్రజలు దాడి చేస్తారని జగన్ భయపడుతున్నారని అన్నారు. సిఎంగా ప్రజలను పట్టించుకోలేదని, ఇప్పుడేమో ప్రజల్లోకి రాలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం జైలును పరిశీలించిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 20 వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా? మా అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయక పోయినా 53 రోజులు జైలులో పెట్టారు. నేడు పరిస్థితులు తారుమారయ్యాయి. స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక భావోద్వేగానికి గురయ్యాను. జైలులో ఖైదీల సౌకర్యాలు పరిశీలించాను' అని అనిత తెలిపారు. జగన్ భద్రతను ఎవరూ తొలగించలేదని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాజమండ్రి సెంట్రల్ జైలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జైలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన అనంతరం.. సెంట్రల్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జైలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని.. అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జైలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జైలు సిబ్బందికి



ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జైలు సిబ్బంది అడిగారని.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జైలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. అలాగే ఖైదీలకు క్షమాభిక్షను కూడా తిరిగి తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో సీఎం చంద్రబాబుని ఎన్ని అవమానాలకు గురి చేశారో గుర్తుకు వస్తే మనసుకు బాధ కలుగుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జైలు పరిసరాలను గమనించారు. ఈ సందర్భంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకి పంపించడాన్ని అనిత గుర్తు చేసుకున్నారు. లోపల కలియదిరిగిన ఆమె స్నేహ బ్లాక్ చూడగానే భావోద్వేగానికి గురయ్యారు. మాజీ సీఎం జగన్ సర్కార్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 52 రోజులు అకారణంగా జైల్లో పెట్టి వేధించింది. ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైల్లోని స్నేహ బ్లాక్‌లో ఉంచారు. స్నేహ బ్లాక్‌లో వసతులను చూసి అనిత చలించిపోయారు. వైసీపీ కక్ష సాధింపు రోజులు గుర్తుకువచ్చి బాధపడ్డారు.రానున్న రోజుల్లో సెంట్రల్ జైల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం' అని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com